క్లుప్తంగా

సీఎంను ఆహ్వానించిన ఎమ్మెల్యే కంచర్ల


సీఎం కేసీఆర్‌తో ఎమ్మెల్యే కంచర్ల

నల్లగొండ : పట్టణంలో జరుగుతున్న రహదారుల విస్తరణ, సుందరీకరణ పనులు పూర్తికావొచ్చినందున ప్రారంభ కార్యక్రమానికి, ఇతర పనులు శంకుస్థాపన చేయడానికి నల్లగొండ పట్టణానికి రావాల్సిందిగా సీఎం కేసీఆర్‌ను గురువారం నల్లగొండ ఎమ్మెల్యే కంచర్ల భూపాల్‌రెడ్డి ఆహ్వానించారు. అదేవిధంగా పెండింగ్‌లో ఉన్న పలు సమస్యలు పరిష్కరించాలని సీఎంను అభ్యర్థించారు.

కొంపల్లివాసికి డాక్టరేట్

మునుగోడు : మండలంలోని కొంపల్లి గ్రామానికి చెందిన సంకు శంకరయ్య ఉస్మానియా విశ్వవిద్యాలయంలోని సోషల్ వర్క్ విభాగం నుంచి డాక్టరేట్ అందుకున్నారు. ప్రొఫెసర్ ఎస్ఎఫ్ చంద్రశేఖర్, శివశివాని ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ మేనేజ్‌మెంట్ ఆధ్వర్యంలో గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్‌లో ఉన్న వృత్తిపరమైన సామాజిక కార్యకర్తల్లో ఉద్యోగ ఒత్తిడి, బర్నౌట్ అనే అంశంపై పరిశోధన చేసినందుకు శంకరయ్యకు డాక్టరేట్ అందించారు.

క్రీడా సామగ్రి పంపిణీ

చండూరు(గట్టుప్పల్) : గట్టుప్పల్ మండల కేంద్రంలో గురువారం కూసుకుంట్ల ట్రస్ట్ ఆధ్వర్యంలో మునుగోడు ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి తనయుడు శ్రీనివాస్ రెడ్డి యువతకు, విద్యార్థులకు క్రీడా సామగ్రి పంపిణీ చేశారు. జెడ్పీటీసీ కర్నాటి వెంకటేశం, సర్పంచు ఇడె రోజా, అవ్వారి శ్రీనివాస్, చంద్రయ్య, హనుమంతు తదితరులు పాల్గొన్నారు.

ఆటో యూనియన్ అధ్యక్షుడిగా మునుకుంట్ల గణేష్

నార్కట్‌పల్లి : పట్టణ కేంద్రంలో కామినేని ఆటో యూనియన్ కమిటీని గురువారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా మునుకుంట్ల గణేష్‌గౌడ్, ఉపాధ్యక్షుడిగా మాసంపెల్లి యాదయ్య, కోశాధికారిగా లింగాల రమేష్, కార్యదర్శిగా ఒగ్గుపెల్లి లక్ష్మయ్య, గౌరవ అధ్యక్షుడిగా అనంతుల మల్లేషం, ఎన్నికయ్యారు.

ఏకలవ్య విద్యార్థుల ప్రతిభ


విద్యార్థులను అభినందిస్తున్న శ్రీనివాస్‌రెడ్డి

రామగిరి(నల్లగొండ) : ఇండియన్ టాలెంట్ టెస్ట్‌లో నల్లగొండ పట్టణంలోని ఏకలవ్య ఫౌండేషన్ స్కూల్ విద్యార్థులు ప్రతిభ చాటారు. మాథ్స్, సైన్స్ టాలెంట్ టెస్ట్‌లో పాఠశాలకు చెందిన కె.శ్రేయ స్టేట్ 7వ ర్యాంకు, జె.రోహిత్ స్టేట్ 16వ ర్యాంకు, శ్రీ చరణ్ తేజ్ స్టేట్ 17వ ర్యాంకు సాధించి ఎక్సలెన్స్ మెడల్ అవార్డులు గెలుపొందినట్లు పాఠశాల డైరెక్టర్ మారం శ్రీనివాస్‌రెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా విద్యార్థులను పాఠశాల చైర్మన్ అలుగుబెల్లి కరుణాకర్‌రెడ్డి, డైరెక్టర్ మారం శ్రీనివాస్‌రెడ్డి గురువారం అభినందించారు.

క్రీడా పోటీలు ప్రారంభం

నార్కట్‌పల్లి : మండల కేంద్రంలోని హైస్కూల్‌లో జనగణమణ ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించిన క్రీడా పోటీలను గురువారం ఎంపీపీ సూదిరెడ్డి నరేందర్‌రెడ్డి ప్రారంభించారు. సర్పంచ్ దూదిమెట్ల స్రవంతి వెంకటేశ్వర్లు, ఎంపీటీసీలు ముత్తయ్య, పావని శ్రీధర్, శ్రీనివాస్‌రెడ్డి, హెచ్ఎం కవిత, ఉత్సవ కమిటీ అధ్యక్షుడు కన్నెబోయిన నర్సింహ పాల్గొన్నారు

వెంకయ్య మృతి బాధాకరం

చండూరు : సీపీఎం సీనియర్ నాయకుడు బరిగల వెంకయ్య మృతి బాధాకరమని సీపీఐ జాతీయ సమితి సభ్యుడు మాజీ ఎమ్మెల్యే పల్లా వెంకట్‌రెడ్డి అన్నారు. గురువారం చండూరు మండలం కొండాపురం గ్రామంలో వెంకయ్య మృతదేహాన్ని సందర్శించి పూలమాల వేసి నివాళులర్పించారు. ఉజ్జిని రత్నాకర్ రావు, సీపీఐ జిల్లా కార్యదర్శి నెల్లికంటి సత్యం తదితరులు పాల్గొన్నారు.

పేకాట స్థావరాలపై దాడి

నకిరేకల్ : మండలంలోని నరసింహాపురం గ్రామ శివారులోని ఓ తోటలో పేకాట స్థావరాలపై నకిరేకల్ సీఐ రాజశేఖర్ నేతృత్వంలో ఎస్ఐలు సుధీర్‌కుమార్, గోపికృష్ణ సిబ్బందితో కలిసి గురువారం దాడులు నిర్వహించారు. పేకాడుతున్న 16 మందిలో 8 మంది పోలీసులకు పట్టుబడగా మరో 8 మంది పరారయ్యారు. పట్టుబడిన వారివద్ద రూ.91 వేలు నగదు, 9 సెల్‌ఫోన్లను స్వాధీనం చేసుకున్నట్లు పోలీసులు తెలిపారు.


గురువారం అసెంబ్లీ సమావేశానికి హాజరవుతున్న నల్లగొండ, హుజూర్‌నగర్ ఎమ్మెల్యేలు కంచర్ల భూపాల్‌రెడ్డి, సైదిరెడ్డి

కేసీఆర్ చిత్రపటానికి పాలాభిషేకం

నల్లగొండ టూటౌన్ : గత అసెంబ్లీ ఎన్నికల సందర్భంగా ఇచ్చిన వాగ్దానం మేరకు రైతులకు లక్ష రూపాయల లోపు రుణమాఫీ 45 రోజుల్లో పూర్తి చేయాలని సీఎం కేసీఆర్ నిర్ణయించిన సందర్భంగా గురువారం నల్లగొండ పట్టణంలోని పెద్ద గడియారం సెంటర్‌లో బీఆర్ఎస్ పార్టీ నాయకులు సంబరాలు నిర్వహించారు. కేసీఆర్ చిత్రపటానికి పార్టీ నాయకులు పాలాభిషేకం చేసి టపాసులు కాల్చి మిఠాయిలు పంచుకున్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ మందడి సైదిరెడ్డి, మార్కెట్ చైర్మన్ చీర పంకజ్‌యాదవ్, కటికం సత్తయ్యగౌడ్, సింగిల్‌విండో చైర్మన్లు పాశం సంపత్‌రెడ్డి, ఆలకుంట్ల నాగరత్నంరాజు, నాయకులు అభిమన్యు శ్రీనివాస్, జమాల్‌ఖాద్రి, జాన్‌శాస్త్రి, మైనం శ్రీనివాస్, లోడంగి గోవర్ధన్, బి. దేవేందర్, జనార్దన్‌రావు, రవీందర్ రెడ్డి, యాదయ్య తదితరులు పాల్గొన్నారు.

నల్లగొండ రూరల్ : రైతు రుణాలను మాఫీ చేస్తామని సీఎం కేసీఆర్ ప్రకటించడంతో బీఆర్ఎస్ నాయకులు గురువారం పానగల్లు రైతు వేదిక వద్ద పీఏసీఎస్ గొల్లగూడ సొసైటీ చైర్మన్ ఆలకుంట్ల నాగరత్నం రాజు ఆధ్వర్యంలో కేసీఆర్ ఫ్లెక్సీకి పాలాభిషేకం చేశారు. సొసైటీ వైస్ చైర్మన్ తవిటి కృష్ణ, బకరం వెంకన్న, గాదె రాంరెడ్డి, మధుసూదన్‌రెడ్డి, ఎలుక శ్రీనివాస్ రెడ్డి, ధనలక్ష్మి, జలంధర్ రెడ్డి, జంగయ్య యాదవ్, జయపాల్ రెడ్డి, శ్రీనాథ గౌడ్, రమేష్ గౌడ్, సహదేవ్, శంకర్, గట్టయ్య, విజయ్, భిక్షం, నాగయ్య, శ్రీను తదితరులు పాల్గొన్నారు.

రామగిరి(నల్లగొండ): రైతు రుణమాఫీ చేయాలని సీఎం కేసీఆర్ ఆదేశాలు జారీ చేయడంపై హర్షం వ్యక్తం చేస్తూ గురువారం తిప్పర్తి పీఏసీఎస్ వద్ద సీఎం చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. తిప్పర్తి పీఏసీఎస్ చైర్మన్ పాశం సంపత్‌రెడ్డి, ఎంపీపీ నాగులవంచ విజయలక్ష్మిలింగారావు, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు పల్‌రెడ్డి రవీందర్‌రెడ్డి, ప్రధాన కార్యదర్శి వనపర్తి నాగేశ్వరరావు, శ్యాంసుందర్, సతీష్, జాకటి మోషె, రవీందర్, తదితరులు పాల్గొన్నారు.

నకిరేకల్ : రైతు రుణమాఫీ పూర్తి చేస్తామని సీఎం కేసీఆర్ ప్రకటించడంపై హర్షం వ్యక్తం చేస్తూ నకిరేకల్ పట్టణంలో బీఆర్ఎస్ నాయకులు గురువారం రైతులతో కలిసి సంబరాలు జరుపుకున్నారు. మెయిన్ సెంటర్‌లో బాణసంచా కాల్చి స్వీట్లు పంపిణీ చేశారు. సీఎం కేసీఆర్ చిత్రపటానికి ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య వివిధ మండలాల ప్రజాప్రతినిధులు, రైతులతో కలిసి పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య మాట్లాడుతూ సీఎం కేసీఆర్ రైతులకు లక్షలోపు రుణాలు మాఫీ చేస్తున్నట్లు ప్రకటించి రైతు బాంధవుడిగా నిలిచాడన్నారు. మార్కెట్ చైర్మన్ కొప్పుల ప్రదీప్‌రెడ్డి, జెడ్పీటీసీ మాద ధనలక్ష్మీనగేష్, మున్సిపల్ చైర్మన్ రాచకొండ శ్రీనివాస్‌గౌడ్, బీఆర్ఎస్ మండల, పట్టణ అధ్యక్షులు ప్రగడపు నవీన్ రావు, యల్లపురెడ్డి సైదిరెడ్డి, మారం వెంకట్‌రెడ్డి, రైతు సమన్వయ సమితి మండల కోఆర్డినేటర్ సామ శ్రీనివాస్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.


నకిరేకల్ : కేసీఆర్ చిత్రపటానికి పాలాభిషేకం చేస్తున్న ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య

చిట్యాల : రాష్ట్ర ప్రభుత్వం రైతులకు రుణమాఫీ చేస్తామని ప్రకటించడంపై హర్షం వ్యక్తం చేస్తూ చిట్యాల మండలంలో సీఎం కేసీఆర్ ఫ్లెక్సీలకు పాలాభిషేకం చేశారు. మున్సిపల్ చైర్మన్ కోమటిరెడ్డి చినవెంకట్‌రెడ్డి, వెలిమినేడు బీఆర్ఎస్ గ్రామశాఖ అధ్యక్షుడు అర్రూరి శ్రీశైలం, రైతు సమన్వయ సమితి మండల అధ్యక్షుడు దేవిరెడ్డి సుధాకర్‌రెడ్డి, పెద్దకాపర్తి సర్పంచ్ మర్రి జలంధర్‌రెడ్డి, మున్సిపల్ వైస్ చైర్మన్ కూరెళ్ళ లింగస్వామి, బీఆర్ఎస్ పట్టణ అధ్యక్షుడు పొన్నం లక్ష్మయ్యగౌడ్, ప్రధానకార్యదర్శి జిట్ట చంద్రకాంత్ తదితరులు పాల్గొన్నారు.

నార్కట్‌పల్లి : రైతుల రుణమాఫీ పూర్తి చేయాలని సీఎం కేసీఆర్ ఆదేశాలు జారీ చేయడంపై హర్షం వ్యక్తం చేస్తూ బీఆర్ఎస్ నాయకులు మండల కేంద్రంలో కేసీఆర్ చిత్రపటానికి పాలభిషేకం చేశారు. ఎంపీపీ సూదిరెడ్డి నరేందర్‌రెడ్డి, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు బైరెడ్డి కరుణాకర్‌రెడ్డి, రైతు సమన్వయ సమితి మండల అధ్యక్షుడు యాణాల అశోక్‌రెడ్డి, ఎంపీటీసీలు పుల్లెంల ముత్తయ్య, పావనిశ్రీధర్, వాజిద్, ఉప సర్పంచ్ స్వామి, పీఏసీఎస్ చైర్మన్ కసిరెడ్డి మధుసూదన్‌రెడ్డి, మేక వెంకట్‌రెడ్డి, బీఆర్ఎస్వీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శోభన్‌బాబు పాల్గొన్నారు.

మర్రిగూడ : రైతులకు రుణమాఫీ చేయాలని సీఎం కేసీఆర్ ఆదేశాలు జారీ చేయడంపై హర్షం వ్యక్తం చేస్తూ గురువారం మండల కేంద్రంలో సీఎం కేసీఆర్ చిత్రపటానికి బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు తోటకూరి శంకర్ ఆధ్వర్యంలో పాలాభిషేకం చేశారు. ఎంపీపీ మెండు మోహన్‌రెడ్డి, మాల్ మార్కెట్ కమిటీ చైర్మన్ దంటు జగదీశ్వర్, రైతుబంధు సమితి మండల అధ్యక్షుడు బచ్చు రామకృష్ణ, సర్పంచ్ నల్ల యాదయ్య, ఎఫ్ఏసీఎస్ చైర్మన్ బాలం నర్సింహ, లపంగి నర్సింహ, నగేష్, మాధవరెడ్డి, వెంకటరమణరెడ్డి, యాదయ్య, ఐతగోని వెంకటయ్య తదితరులు పాల్గొన్నారు.


చిట్యాల : వెలిమినేడులో సీఎం కేసీఆర్ ఫ్లెక్సీకి పాలాభిషేకం చేస్తున్న నాయకులు

మునుగోడు : రైతుల పంట రుణాలు మాఫీ చేయాలని సీఎం కేసీఆర్ ఆదేశాలు జారీ చేయడంపై హర్షం వ్యక్తం చేస్తూ మునుగోడులో బీఆర్ఎస్ నాయకులు సీఎం చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. ఎంపీపీ కర్నాటి స్వామి, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు బండా పురుషోత్తం రెడ్డి, చండూరు మార్కెట్ వైస్ చైర్మన్ జాజుల అంజయ్య గౌడ్, వివిధ గ్రామాల సర్పంచ్‌లు, ఎంపీటీసీలు గజ్జల బాలరాజు గౌడ్, సుజాత శ్రీను, మహేశ్వరిసైదులు, పారిజాత సత్యనారాయణ, శరత్‌బాబు, సైదులు గౌడ్, యాదయ్య, లింగయ్య, జూనియర్ గోవర్ధన్ రెడ్డి, కుమారస్వామి, నాగరాజు, సంతోష్ తదితరులు పాల్గొన్నారు.

చండూరు : రైతు రుణమాఫీని నెలన్నర రోజుల్లో పూర్తి చేయాలని ముఖ్యమంత్రి ఆదేశించడంపై హర్షం వ్యక్తంచేస్తూ చండూరులో రైతు సేవా సహకార సంఘం చైర్మన్ కోడి సుష్మ స్థానిక రైతులతో కలిసి కేసీఆర్ చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. సంఘం వైస్ చైర్మన్ గుండమల్ల శ్రీనివాసులు, కౌన్సిలర్లు తోకల వెంకన్న, కోడి వెంకన్న, పాటల వెంకన్న, దశరథ, లింగయ్య, నర్సిరెడ్డి, చొప్పరి వెంకన్న, వెంకటయ్య, శంకర్, సతీష్ పాల్గొన్నారు. అదేవిధంగా గట్టుప్పల్ మండల కేంద్రంలో కేసీఆర్ చిత్రపటానికి ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి తనయుడు కూసుకుంట్ల శ్రీనివాస్‌రెడ్డి పాలాభిషేకం నిర్వహించారు. కార్యక్రమంలో జెడ్పీటీసీ కర్నాటి వెంకటేశం, సర్పంచు ఇడె రోజా, అవ్వారి శ్రీనివాస్, బండారు చంద్రయ్య, హనుమంతు పాల్గొన్నారు.

కనగల్ : రైతులకు 45రోజుల్లో రుణమాఫీ చేస్తామని సీఎం కేసీఆర్ ప్రకటించడంపై హర్షం వ్యక్తం చేస్తూ మండల కేంద్రంలో ఎంపీపీ కరీంపాష ఆధ్వర్యంలో సీఎం కేసీఆర్ చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. అదేవిధంగా రేగట్టె గ్రామంలో సీఎం కేసీఆర్ ఫ్లెక్సీకి రైతులు పాలాభిషేకం చేశారు. ఈ కార్యక్రమంలో జెడ్పీటీసీ చిట్ల వెంకటేశంగౌడ్, రైతు సంఘం మండల అధ్యక్షుడు ఎర్రబెల్లి నర్సిరెడ్డి, పీఏసీఎస్ చైర్మన్లు వంగాల సహదేవరెడ్డి, దోటి శ్రీనివాస్, వైస్ ఎంపీపీ రాంగిరి శ్రీధర్‌రావు, రేణుక తదితరులున్నారు.


నార్కట్‌పల్లి : కేసీఆర్ చిత్రపటానికి పాలాభిషేకం చేస్తున్న ఎంపీపీ, రైతులు


మునుగోడులో..

కట్టంగూర్ : రాష్ట్ర ప్రభుత్వం రైతు రుణమాఫీ రూ.లక్ష ప్రకటించడంతో గురువారం మండల కేంద్రంలో బీఆర్ఎస్ ఆధ్వర్యంలో సీఎం కేసీఆర్ ఫ్లెక్సీకి రైతులు పాలాభిషేకం చేశారు. జెడ్పీటీసీ తరాల బలరాములు, పీఏసీఎస్ చైర్మన్ నూక సైదులు, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు ఊట్కూరి ఏడుకొండలు, ఆర్ఎస్ఎస్ మండల కన్వీనర్ గుండగోని రాములు, వెంకట్‌రెడ్డి, బుచ్చమ్మ, భిక్షం, యాదయ్య ఉన్నారు.

శాలిగౌరారం : రైతు రుణమాఫీకి సీఎం కేసీఆర్ ఆదేశాలు జారీ చేయడంతో మండలంలో బీఆర్ఎస్‌పార్టీ నాయకులు కేసీఆర్ చిత్రపటానికి పాలాభిషేకాలు చేశారు. బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు అయితగోని వెంకన్న, రైతుబంధు మండల కోఆర్డినేటర్ గుండా శ్రీనివాసులు, చంద్రమౌళి, సింగిల్‌విండో చైర్మన్ మురళి, వైస్‌చైర్మన్ మహేందర్‌రెడ్డి, వైస్ ఎంపీపీ అనిత, మార్కెట్ వైస్ చైర్మన్ శేఖర్‌బాబు పాల్గొన్నారు.


కనగల్ : పాలాభిషేకం చేస్తున్న ఎంపీపీ, రైతులు


పానగల్లు రైతు వేదిక వద్ద..


కట్టంగూర్ : పాలాభిషేకం చేస్తున్న రైతులు


తిప్పర్తిలో..

వరద బాధితులకు రూ.2వేల కోట్లు కేటాయించాలి


నల్లగొండ టౌన్ : విరాళాలు సేకరిస్తున్న సీపీఎం నాయకులు

నల్లగొండ టౌన్ : భూపాలపల్లి, ములుగు జిల్లాల్లో వరద బీభత్సానికి నష్టపోయిన బాధితుల సహాయార్థం రూ.2వేల కోట్లు కేటాయించాలని సీపీఎం జిల్లా కార్యదర్శి ముదిరెడ్డి సుధాకర్‌రెడ్డి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గురువారం సీపీఎం ఆధ్వర్యంలో వరద బాధితుల సహాయార్థం నల్లగొండ పట్టణంలో విరాళాలు సేకరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వరదల కారణంగా సర్వస్వం కోల్పోయిన రైతులకు ప్రభుత్వం రూ.500 కోట్లు కేటాయిస్తే ఏమాత్రం సరిపోవన్నారు. ఈ కార్యక్రమంలో సయ్యద్‌హాషం, ఎండీ.సలీం, దండెంపల్లి సత్తయ్య, పిన్నపురెడ్డి మధుసూదన్‌రెడ్డి, బేతం అరుణకుమారి, కోట్ల అశోక్‌రెడ్డి, ఎండీ.ఇక్బాల్ సాజిద్, సైదులు, సుందరయ్య, నగేష్ సత్తయ్య, రాములు, దశరథ పాల్గొన్నారు.

చిట్యాల : వరద బాధితుల సహాయార్థం గురువారం చిట్యాలలో సీపీఎం నాయకులు విరాళాలు సేకరించారు. ఈ సందర్భంగా సీపీఎం జిల్లా కమిటీ సభ్యులు జిట్ట నగేష్, అవిశెట్టి శంకరయ్య మాట్లాడుతూ వరద బాధితులకు సహాయం అందించేందుకు ప్రజలంతా ముందుకు రావాలని కోరారు. జిల్లా కమిటీ సభ్యురాలు జిట్ట సరోజ, మండల రూరల్ కార్యదర్శి అర్రూరి శ్రీనివాస్, పామనగుళ్ళ అచ్చాలు, రాజయ్య, లింగస్వామి పాల్గొన్నారు.

కట్టంగూర్ : సీపీఎం మండల కమిటీ ఆధ్వర్యంలో గురువారం కట్టంగూర్‌లో ములుగు జిల్లా వరద బాధితుల సహాయార్థం విరాళాలు సేకరించారు. ఈ సందర్భంగా రూ.12032 విరాళాలను సేకరించారు. మండల కార్యదర్శి పెంజర్ల సైదులు సీపీఎం మండల కమిటీ సభ్యులు చిలుముల రామస్వామి, మురారి మోహన్, సురేందర్, రవీంద్రాచారి, గుడుగుంట్ల రామకృష్ణ, ముస్కు రవీందర్ పాల్గొన్నారు.

నులి పురుగుల నివారణ మందుల పంపిణీ

చిట్యాల : పట్టణంలోని ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల ఆవరణలో గురువారం నులి పురుగుల నివారణ మాత్రల (ఆల్బెండజోల్) పంపిణీ కార్యక్రమాన్ని మున్సిపల్ చైర్మన్ కోమటిరెడ్డి చినవెంకట్‌రెడ్డి ప్రారంభించారు. మండల వ్యాప్తంగా 20 ప్రభుత్వ పాఠశాలలు, 10 ప్రైవేటు పాఠశాలలు, 24 అంగన్‌వాడీ కేంద్రాల్లో మొత్తం 6500 మంది చిన్నారులకు గాను 5214 మందికి నులి పురుగుల నివారణ మందులు అందజేసినట్లు చిట్యాల వైద్యాధికారి సత్య నరేష్ తెలిపారు. మున్సిపల్ కమిషనర్ మందడి రామదుర్గారెడ్డి, వైస్ చైర్మన్ కూరెళ్ళ లింగస్వామి, ఎస్ఎంసీ చైర్మన్ భాస్కర్, కౌన్సిలర్లు బెల్లి సత్తయ్య, కోనేటి కృష్ణ, సీహెచ్ఓ చక్రవర్తి పాల్గొన్నారు.

నార్కట్‌పల్లి : విద్యార్థులు రక్తహీనత లేకుండా ఆరోగ్యవంతులుగా ఉండాలంటే నట్టల నివారణ మందులు వేసుకోవాలని ఎంపీపీ సూదిరెడ్డి నరేందర్‌రెడ్డి అన్నారు. స్థానిక హైస్కూల్ విద్యార్థులకు నట్టల నివారణ మందులు అందజేసి మాట్లాడారు. సర్పంచ్ దూదిమెట్ల స్రవంతి వెంకటేశ్వర్లు, ఎంపీటీసీలు పుల్లెంల ముత్తయ్య, దుబ్బాక పావని శ్రీధర్, పాశం శ్రీనివాస్‌రెడ్డి, మేడబోయిన శ్రీను, హెచ్ఎం కవిత, సీహెచ్ఓ బడుగు శ్రీరాములు, నాగమ్మ, గీత ఉన్నారు.


గట్టుప్పలలో విద్యార్థులకు నులిపురుగుల నివారణ మాత్రలు వేస్తున్న వైద్య సిబ్బంది

చండూరు(గట్టుప్పల్) : గట్టుప్పల్ మండలంలోని ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలల్లో విద్యార్థులకు నులి పురుగుల నివారణ మాత్రలను స్థానిక సర్పంచ్ ఇడెం రోజా అందజేశారు. ఏఎన్ఎం ప్రేమలత, ఆశ వర్కర్ లలిత తదితరులు పాల్గొన్నారు. అదేవిధంగా చండూరు మండల కేంద్రంలో చిన్నారులకు నులి పురుగుల నివారణ మాత్రలను వైద్య సిబ్బంది అందించారు. వార్డు కౌన్సిలర్ కోడి వెంకన్న, ఏఎన్ఎం సౌజన్య తదితరులు పాల్గొన్నారు.

కనగల్ : మండల కేంద్రంలోని ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు ఎంపీపీ కరీంపాష, జెడ్పీటీసీ చిట్ల వెంకటేశంగౌడ్ గురువారం నులి పురుగుల నివారణ మాత్రలు అందించారు. ఎంఈఓ రాములు, డాక్టర్ కత్తుల వరూధిని ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ అధికారంలోకి రావడం ఖాయం

కేతేపల్లి : రానున్న ఎన్నికల్లో కేంద్రం, రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడం ఖాయమని టీపీసీసీ మాజీ కార్యదర్శి దైద రవీందర్ ధీమా వ్యక్తం చేశారు. గురువారం మండలంలోని కొర్లపహాడ్ గ్రామంలో నిర్వహించిన కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు, కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఈ సమావేశంలో మాజీ సర్పంచ్ కుమ్మరి నాగయ్య, బొబ్బలి నరసింహారెడ్డి, సంతోష్‌రెడ్డి, మాదగోని నర్సింహ, బీరవోలు ఉపేందర్‌రెడ్డి, వంటెపాక రాజు, చిర్ర చంద్రయ్య తదితరులు పాల్గొన్నారు.

కరపత్రాల ఆవిష్కరణ

నకిరేకల్ : వచ్చే ఎన్నికల్లో కాంగ్రెస్ అధికారంలోకి వస్తే చేపట్టబోయే కార్యక్రమాలను వివరిస్తూ రూపొందించిన కాంగ్రెస్ పార్టీ హామీలు- ప్రగతికి సోపానాలు అనే ప్రచార కరపత్రాలను గురువారం కాంగ్రెస్ నాయకుడు దైద రవీందర్ నకిరేకల్‌లో విడుదల చేశారు. వార్డు కౌన్సిలర్ దైద స్వప్న, గార్లపాటి రవీందర్‌రెడ్డి, బొబ్బలి నరసింహారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

అర్హులందరికీ దళిత బంధు ఇవ్వాలి

నల్లగొండ రూరల్ : అర్హులందరికీ దళిత బంధు ఇవ్వాలని డిమాండ్ చేస్తూ గురువారం స్థానిక ఎంపీడీఓ కార్యాలయం వద్ద బీజేపీ ఎస్సీ మోర్చా జిల్లా అధికార ప్రతినిధి కొత్తపల్లి ప్రమోద్ ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. అనంతరం ఎంపీడీఓ శ్రీనివాస్‌రెడ్డికి వినతిపత్రం అందజేశారు. ఎస్సీ మోర్చా రాష్ట్ర కార్యదర్శి పోతెపాక సాంబయ్య, బీజేపీ జిల్లా అధికార ప్రతినిధి బోగరి అనిల్‌కుమార్, దళితమోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శి బాకి నర్సింహ, మండల ప్రధాన కార్యదర్శి రేగట్టె రూక్న గౌడ్, మండల కార్యదర్శి కొత్తపల్లి వెంకట్, ముత్యాల శంకర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

కనగల్ : అర్హులైన దళితులందరికీ దళితబంధు ఇవ్వాలని కోరుతూ బీజేపీ ఎస్సీ మోర్చా జిల్లా కార్యదర్శి ఆదిమల్ల దేవేందర్ ఆధ్వర్యంలో గురువారం ఎంపీడీఓ కార్యాలయంలో సూపరింటెండెంట్ అల్తాఫ్ అహ్మద్‌కు వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో బీజేపీ మండల అధ్యక్షుడు పులకరం భిక్షం, గోన ప్రవీణ్, పోలోజు భిక్షమాచారి, బెజవాడ నంద తదితరులున్నారు.

కేతేపల్లి : జిల్లాలో అర్హులైన దళితులందరికీ దళిత బంధు పథకాన్ని అమలు చేయాలని కోరుతూ బీజేపీ మండల అధ్యక్షుడు రాచకొండ ఆధ్వర్యంలో గురువారం ఎంపీడీఓ లక్ష్మారెడ్డికి వినతిపత్రం అందజేశారు. జిల్లా ఉపాధ్యక్షురాలు అయితగోని అనిత, జటంగి రాంచంద్రయ్య, తాడోజు నర్సింహాచారి, జానయ్య, రామ్మూర్తి, కృష్ణ, వి.నాగయ్య, విజయలక్ష్మి, ఎ.చంద్రశేఖర్ పాల్గొన్నారు.


నల్లగొండ రూరల్ : ఎంపీడీఓకు వినతి పత్రం ఇస్తున్న బీజేపీ నాయకులు

మునుగోడు : అర్హులైన దళితులందరికీ ప్రభుత్వం దళిత బంధు అందించాలని కోరుతూ బీజేపీ దళిత మోర్చా ఆధ్వర్యంలో గురువారం ఎంపీడీఓ ఆర్.భాస్కర్‌గౌడ్‌కు వినతి పత్రం అందించారు. దళిత మోర్చా మండల అధ్యక్షుడు మహేశ్వరం గాలయ్య, బీజేపీ జిల్లా కార్యదర్శి వేదాంత గోపినాథ్, పి. రాజు, విజ స్వామి, లోకేష్, వి. కృష్ణయ్య, సాయికుమార్ పాల్గొన్నారు.

సొంత పార్టీవారే అవిశ్వాసం ప్రకటించడం బాధాకరం

మర్రిగూడ : సొంత పార్టీ ఎంపీటీసీలే తనపై అవిశ్వాసం ప్రకటించడం బాధాకరమని ఎంపీపీ మెండు మోహన్‌రెడ్డి అన్నారు. గురువారం స్థానికంగా ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. మండల అభివృద్ధికి రూ.1.22కోట్లకు పైగా ఎంపీపీ నిధులు మంజూరైనప్పటికీ ఎక్కడ అవినీతికి పాల్పడలేదన్నారు. అక్రమాలను నిరూపిస్తే తాను రాజీనామాకు సిద్ధమని పేర్కొన్నారు. అధిష్టానం సూచనల మేరకు హైకోర్టును ఆశ్రయించానని, ఈ నెల 9 వరకు కోర్టు స్టే మంజూరు చేసిందని పేర్కొన్నారు. అనంతరం దేవరకొండ ఆర్డీఓ శ్రీరాములు, ఎంపీడీఓ వెంకటేశ్వర్‌రావుకు కోర్టు స్టే పత్రాలు అందజేశారు. ఆయన వెంట బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు తోటకూరి శంకర్, సర్పంచ్ నల్ల యాదయ్య తదితరులు ఉన్నారు.


ఆర్డీఓకు స్టే కాపీ అందజేస్తున్న ఎంపీపీ

కాంతి ఫార్మా కంపెనీపై విజిలెన్స్ దాడులు

చండూరు : గట్టుప్పల మండల పరిధిలో నిర్మిస్తున్న కాంతి ఫార్మా కంపెనీలో విద్యుత్ విజిలెన్స్ అధికారులు గురువారం దాడులు నిర్వహించారు. విద్యుత్ అనధికారికంగా వాడుకుంటున్నారనే ఫిర్యాదులు రావడంతో దాడులు చేశామని ఏఈ ప్రవీణ్ కుమార్ తెలిపారు. విద్యుత్ మీటర్ లేకుండా జనరేటర్, సోలార్ సహాయంతో పనులు చేస్తున్నామని కంపెనీ యామాన్యం తెలిపిందని ఏఈ ప్రవీణ్ కుమార్ పేర్కొన్నారు.

20న ఆత్మగౌరవ సదస్సు

నార్కట్‌పల్లి : ఈ నెల 20వ తేదీన హైదరాబాద్‌లో నిర్వహించే తెలంగాణ ఉద్యమకారుల ఆత్మగౌరవ సదస్సును జయప్రదం చేయాలని తెలంగాణ ఉద్యమకారుల ఫోరం జిల్లా కన్వీనర్ అంతటి రవి,ఫోరం చింతా కృపాకర్, దోమలపల్లి సంపత్ అన్నారు. నార్కట్‌పల్లి మండలంలోని ఏపీ లింగోటం, కేతేపల్లిలో మండల కేంద్రంలో సదస్సు వాల్ పోస్టర్‌ను ఆవిష్కరించి మాట్లాడారు. సర్పంచ్ నూకల శంకర్, రాజు, బీజేపీ మండల అధ్యక్షుడు కొరివి శంకర్, నరేష్, రమేష్, రవి పాల్గొన్నారు.

తల్లిపాల వారోత్సవాలు

నల్లగొండ, నకిరేకల్, మునుగోడు నియోజకవర్గాలోని వివిధ గ్రామాల్లో గురువారం తల్లిపాల వారోత్సవాలు నిర్వహించారు. బాలింతలకు, గర్భిణులకు తల్లిపాలపై అవగాహన కల్పించారు.

- సాక్షి నెట్‌వర్క్


నకిరేకల్ : అవగాహన కల్పిస్తున్న ఎంపీపీ శ్రీదేవి

బాధ్యతల స్వీకరణ

కట్టంగూర్ : కట్టంగూర్ మండల తహసీల్దార్‌గా దొంతెల స్వప్న గురువారం బాధ్యతలు స్వీకరించారు. గతంలో పనిచేసిన తహసీల్దార్ పి. శ్రీనివాసరెడ్డి యాదగిరిగుట్ట తహసీల్దార్‌గా బదిలీపై వెళ్లారు. జనగామ జిల్లా జాఫర్‌గఢ్ తహసీల్దార్‌గా పనిచేస్తున్న స్వప్న బదిలీపై కట్టంగూర్‌కు వచ్చారు.

శాలిగౌరారం తహసీల్దార్‌గా పాల్‌సింగ్

శాలిగౌరారం : శాలిగౌరారం తహసీల్దార్‌గా బి.పాల్‌సింగ్ గురువారం బాధ్యతలు స్వీకరించారు. జనగామ జిల్లా పాలకుర్తి తహసీల్దార్‌గా పనిచేస్తూ బదిలీపై శాలిగౌరారం తహసీల్దార్‌గా వచ్చారు. ఇక్కడ పనిచేసిన ఎర్ర శ్రీనివాసరెడ్డి సూర్యాపేట జిల్లా గరిడేపల్లి తహసీల్దార్‌గా బదిలీపై వెళ్లారు.

నార్కట్‌పల్లి తహసీల్దార్‌గా కార్తీక్

నార్కట్‌పల్లి : నార్కట్‌పల్లి మండల నూతన తహసీల్దార్‌గా జక్కంపూడి కార్తీక్ గురువారం బాధ్యతలు స్వీకరించారు. కార్తీక్ గరిడేపల్లి మండల తహసీల్దార్‌గా పనిచేసి బదిలీపై నార్కట్‌పల్లికి వచ్చారు. ఇప్పటివరకు నార్కట్‌పల్లిలో పనిచేసిన తహసీల్దార్ పులి సైదులు మేడ్చల్ మల్కాజిగిరి జిల్లాకు బదిలీపై వెళ్లారు.

మర్రిగూడ తహసీల్దార్‌గా మహేందర్‌రెడ్డి

మర్రిగూడ : మర్రిగూడ మండల నూతన తహసీల్దార్‌గా మంచిరెడ్డి మహేందర్‌రెడ్డి గురువారం బాధ్యతలు చేపట్టారు. ఇక్కడ పనిచేసిన దేవులపల్లి వెంకటేశ్వర్లు జనగాం జిల్లాకు బదిలీపై వెళ్లారు. రంగారెడ్డి జిల్లా కందుకూరు తహసీల్దార్‌గా పనిచేసిన మహేందర్‌రెడ్డి బదిలీపై మర్రిగూడకు వచ్చారు.

తిప్పర్తి తహసీల్దార్‌గా శ్రీనివాస్

రామగిరి(నల్లగొండ) : తిప్పర్తి నూతన తహసీల్దార్‌గా పారునంది శ్రీనివాస్ గురువారం బాధ్యతలు స్వీకరించారు. ఇక్కడ పనిచేసిన తహసీల్దార్ సీహెచ్.కృష్ణయ్య సూర్యాపేట జిల్లా ఆత్మకూర్(ఎస్)కు బదిలీ అయ్యారు. శ్రీనివాస్ ఇంతకుముందు జనగామ జిల్లా నెర్మట మండలంలో పని చేశారు.

షీ టీమ్‌పై అవగాహన

కట్టంగూర్ : మండలకేంద్రంలో ప్రభుత్వ ఉన్నత పాఠశాల విద్యార్థినులకు గురువారం నల్లగొండ పోలీసు కళాబృందం ఆధ్వర్యంలో షీటీమ్ పై అవగాహన కల్పించారు. మహిళల రక్షణ కోసమే షీటీం ఏర్పాటు చేసినట్లు తెలిపారు. పాఠశాల హెచ్ఎం జ్యోతి, కళాబృందం సభ్యులు, షీటీం అధికారులు ఉన్నారు.

17న జిల్లా మహాసభలు

మర్రిగూడ : ఈ నెల 17న మండల కేంద్రంలో నిర్వహించనున్న ఎంఎస్పీ, ఎమ్మార్పీఎస్ జిల్లా మహాసభలను జయప్రదం చేయాలని ఎంఎస్పీ జిల్లా ఇన్‌చార్జి కందుకూరి సోమన్న పిలుపునిచ్చారు. గురువారం మండల కేంద్రంలో మండల అధ్యక్షుడు గ్యార శ్రీనివాస్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు.

6న జయశంకర్ స్మారకోపన్యాస స్ఫూర్తి సదస్సు

నల్లగొండ : తెలంగాణ విద్యావంతుల వేదిక రాష్ట్ర కమిటీ ఆధ్వర్యంలో ఈ నెల 6న హైదరాబాద్ నాంపల్లిలోని మదీనా ఎడ్యుకేషనల్ సొసైటీ సెంటర్‌లో ఆచార్య జయశంకర్ 12వ స్మారకోపన్యాస స్ఫూర్తి సదస్సు నిర్వహిస్తున్నట్లు వేదిక రాష్ట్ర నాయకుడు పందుల సైదులు గురువారం తెలిపారు. ప్రజాస్వామ్య వాదులందరూ హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేయాని కోరారు.

శ్మశానవాటికను పరిరక్షించాలి

మునుగోడు : మండలంలోని చీకటిమామిడి గ్రామంలోని దళితుల శ్మశానవాటిక కబ్జాకు గురవుతోందని, దానిని కాపాడాలని కోరుతూ ఆ గ్రామానికి చెందిన పలువురు గురువారం తహసీల్దార్ ఎన్.నరేష్‌కు వినతి పత్రం అందించారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ జీడిమడ్ల యశోద, మాజీ ఎంపీటీసీ జీడిమడ్ల యాదమ్మ, భిక్షం, యాదయ్య, వెంకయ్య, బచ్చయ్య, జగన్, లింగయ్య, శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

నిర్మాణ పనుల పరిశీలన

కేతేపల్లి : ఇనుపాములలోని మల్లన్నగుట్టపై నిర్మించనున్న శ్రీ పచ్చల పార్వతి సోమేశ్వరస్వామి ఆలయానికి వెళ్లేందుకు వీలుగా 65 నంబరు జాతీయ రహదారి నుంచి రూ.1.5 కోట్లతో నిర్మిస్తున్న ఘాట్ రోడ్డు పనులను గురువారం ఆర్అండ్‌బీ ఎస్ఈ నర్సింహ పరిశీలించారు. ఆయన వెంట శివాలయ కమిటీ చైర్మన్ కానుగు యాదగిరి, ఆర్ఎండ్‌బీ డీఈ కాజన్‌గౌడ్, ఏఈ సంతోష్ తదితరులు ఉన్నారు.

ప్రభుత్వ పాఠశాల బలోపేతంపై సమావేశం

చిట్యాల : మండలంలోని ఎలికట్టె గ్రామ ప్రభుత్వ పాఠశాల బలోపేతంపై గురువారం ఆ పాఠశాల ఆవరణలో గ్రామస్తులు, ప్రజాప్రతినిధులు, ఉపాధ్యాయులు సమావేశమయ్యారు. గ్రామస్తులంతా తమ పిల్లలను ప్రభుత్వ పాఠశాలకు పంపించాలని, గ్రామంలోకి ప్రైవేటు పాఠశాల బస్సులను రానివ్వకూడదని తీర్మానం చేశారు. ఈ సందర్భంగా పాఠశాల నిర్వహణకు కమిటీ ఏర్పాటుచేశారు. సర్పంచ్ ఉయ్యాల సత్తయ్యగౌడ్ అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో ఎంపీటీసీ గొలనుగొండ దశరథ, ఎస్ఎంసీ చైర్మన్ గంజి శ్రీను, ఉపసర్పంచ్ సాగర్ల యాదయ్య తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ జెండా ఎగరడం ఖాయం

చండూరు(గట్టుప్పల్) : రానున్న అసెంబ్లీ ఎన్నికల్లో మునుగోడు నియోజకవర్గ గడ్డపై కాంగ్రెస్ జెండా ఎగరడం ఖాయమని టీ పీసీసీ ప్రధాన కార్యదర్శి చలమల్ల కృష్ణారెడ్డి అన్నారు. గురువారం మండల కేంద్రంలో జరిగిన కాంగ్రెస్ పార్టీ మండల జనరల్ బాడీ సమావేశంలో ఆయన మాట్లాడారు. ముందుగా మండలంలోని వివిధ పార్టీలకు చెందిన కార్యకర్తలు కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు చెరుపల్లి సత్యనారాయణ అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో సామల యాదయ్య, రావుల రమేష్, భీమగాని మల్లేశం పాల్గొన్నారు.